

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండుగ

కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకట కృష్ణమూర్తి

### న్యాయం కావాలి

కోర్టు, కోర్టు వాతావరణం అంటే ఏమాత్రం తెలియని ఓ అరవయ్యేళ్ళ ముసలాయన విజిటర్స్ కోసం ప్రత్యేకించబడ్డ చెక్క బెంచీలో కూర్చుని బిక్కు బిక్కు మంటూ అక్కడ జరిగే తతంగాన్ని చూస్తున్నాడు.

పోలీసులు రకరకాల నేరస్థుల్ని, దొంగలని, దొంగతనం చేయించిన వాళ్ళని, వ్యభిచారులని, వ్యభిచార గృహాలని నడిపేవాళ్ళని, జూదగాళ్ళని అనేకమందిని తీసుకువస్తున్నారు. చాలామంది తమతప్పులని ఒప్పుకుంటున్నారు. న్యాయమూర్తి వారికి వారి నేరాలను బట్టి శిక్షవిధిస్తున్నారు.



లంచ్ విరామ సమయంలో గంటకొట్టారు. పోలీసులు, కోర్ట్ క్లర్క్, ప్యూన్, న్యాయమూర్తి, లాయర్లు, సాక్షులు..అంతా వెళ్ళినా ఆ ముసలాయన మాత్రం కూర్చున్నచోటునించి కదలలేదు.

నేలవైపు చూస్తూ దీర్ఘంగా ఏదో ఆలోచిస్తున్నాడు. మధ్యమధ్యలో తనలో తనే ఏదో గొణుక్కుంటున్నాడు. అరగంటకోసారి తన చేతి సంచి లోంచి కొన్ని కాగితాలని బయటికి తీసి చూసుకుని, తృప్తిగా తలాడించి మళ్ళీ వాటిని కరెన్సీ నోట్లకన్నా భద్రంగా ఆ సంచిలో దాస్తున్నాడు.

లంచ్ అవర్ అయిందన్న గుర్తుగా గంట మోగింది. న్యాయమూర్తి మళ్ళీ వచ్చారు. పోలీసులు, ప్యూన్, క్లర్క్, సాక్షులు అంతా మళ్ళీ వచ్చారు.

ఒక్కొక్కరికి శిక్షలు విధిస్తున్న న్యాయమూర్తి ఆ ముసలాయనకి అపర పరమాత్మలా కనిపిస్తున్నాడు.

"మీకేం కావాలి?" ఉదయం నుంచీ కదలకుండా అక్కడే కూర్చున్న వున్న ఆ ముసలాయన్ని గమనిస్తున్న న్యాయమూర్తి అకస్మాత్తుగా అడిగాడు.

ఆయన కొద్దిగా తడబడ్డాడు. వెంటనే లేచి నిలబడ్డాడు. కుడిచేతిలోని సంచిని ఎడం చేతిలోకి మార్చుకున్నాడు. న్యాయమూర్తి దగ్గరకు నడిచాడు.

అందరికళ్ళూ ఆయన్నే గమనిస్తున్నాయి. చేతిసంచిలోంచి కాగితాలని తీసి న్యాయమూర్తికి అందించి చెప్పాడాయన.

"పందొమ్మిద్ది వందల యాభై నాలుగులో నేను విజయవాడలో పి.డబ్ల్యు.డి.లో పనిచేస్తుండగా ఎనిమిది వందలు లంచం తీసుకున్నాను. ఆ తర్వాత కూడా ఎన్నో సార్లు లంచం తీసుకున్నాను. లంచాలు తీసుకున్న నేరానికి నన్ను శిక్షించాల్సిందిగా కోరుతున్నాను. ఈ సంగతి ఋజువు చేసే కాగితాలు ఇవి."

న్యాయమూర్తి ఆయన అందించిన అన్ని కాగితాలు పరిశీలించి ఆశ్చర్యంగా అడిగాడు.

"ఇన్నేళ్ళ తర్వాత మీలో ఈ ధర్మబుద్ధి ఎలా కలిగింది?"

"నిజమే. నెల్రకితం రిటైరయ్యా.." పొడిగా చెప్పడాయన.

"జైల్లో వుంటే భోజనం దొరుకుంతుందనా?" అడిగాడు న్యాయమూర్తి.

ఆయన తల అడ్డంగా ఆడించి చెప్పాడు.

"నా భార్య, తొమ్మిది మంది పిల్లలతో, పధ్నాలుగు మంది మనవళ్ళతో ఉదయం అంతా ఆ ఇంట్లో గడిపేకంటే జైల్లో మంచి చోటుకాబట్టి.."!!

***

## న్యాయవాదం — యర్రంశెట్టి శాయి

"మరి నిన్ను ఖడ్గమృగం అని ఆర్నెల్లయితే ఇంతకాలం ఎందుకూరుకున్నావ్?"

అడిగాడు న్యాయవాది.

"నిన్నే గదయ్యా..అయిద్రాబాదెళ్ళి దాన్ని చూసొచ్చింది.." అంటూ చిరాకు పడ్డాడు వెంగళయ్య.

***

ఒక సినీతార ఒకతను తనను రేప్ చేసాడన్న ఆరోపణతో కోర్టుకెళ్ళింది.

"మిమ్మల్ని రేప్ చేసిందెవరో గుర్తించగలరా?" అడిగాడు లాయరు.

"అడుగో! అతనే!" చూపించింది తార ఎదురుగా బోనులో నుంచున్నతని వంకచూపుతూ.

"రేప్ ఎప్పుడు జరిగిందో చెప్పగలరా?"

"ఎందుకు చెప్పలేను? నిన్నటికి సరిగ్గా రెండు నెలలనుంచీ జరుగుతోంది.."

***

జడ్జీ: నీ భార్యకి మనోవర్తిగా నెలకు మూడు వందలు మంజూరు చెయ్యాలనుకుంటున్నాను.

భర్త: చాలా థాంక్స్ సార్. నేను కూడా కొద్దో గొప్పో ఇస్తాను లెండీ..

***

లాయర్: నువ్వా కారుని ఎందుకు తీసుకుపోయావో కోర్టుకి చెప్పు.

ముద్దాయి: ఇందులో పెద్ద రహస్యమేముందండీ! నేను ఆ రోడ్డు వెంబడి పోతుంటే ఆ కారు స్మశానం బయట ఖాళీగా కనిపించింది. బహుశా ఆ కారు గలాయన చనిపోయి ఉంటారని నేను తీసుకెళ్ళాను.

***

జడ్జీగారు బోనులో నిలబడ్డ వ్యక్తిని చూసారు.



"ఏమయ్యా? నిన్నింతకు ముందు ఎక్కడో చూసినట్లు జ్ఞాపకం వుందే?"

"చూశారు సార్..నేనే మీ ఆవిడకు సంగీతం నేర్పించాను...రెండేళ్ళక్రితం!"

"ఓహో.. నువ్వేనన్న మాట! అయితే - పదేళ్ళు జైలు.." అన్నారాయన కసిగా!

***

ఇద్దరు భార్యలున్నారన్న ఆరోపణమీద ఓ ధనవంతుడిని కోర్టుకెక్కించారు. బోలెడు డబ్బు ఖర్చుచేసి ఓ మాంఛి లాయర్ ని ఏర్పాటు చేసుకున్నాడతను.

ఎలాగయితేనేం, అతనే కేసు గెలిచాడు. అతను నిర్దోషి అని తేల్చారు జడ్జీగారు.

"చూశావా..నీ కేసు గెలిపించేశాను. ఇంక నువ్వు హాయిగా ఇంటికెళ్ళ వచ్చు.." అన్నాడా లాయర్ కోర్టు బయటికి రాగానే.

"ఏ యింటికి? మొదటి భార్య ఇంటికా, రెండో భార్య ఇంటికా?" అడిగాడతను.

***

జడ్జీ: ఏమోయ్..మళ్ళీ ఎలా వచ్చావిక్కడికి?

ముద్దాయి: ఇద్దరు పోలీసులు తీసుకొచ్చారండీ..

జడ్జీ: మళ్ళా తాగుడేనా?

ముద్దాయి: అవునండీ! ఇద్దరూ ఫుల్‌గా తాగే వున్నారు.

***



జడ్జీగారు బోనులో విచారంగా నిలబడ్డ ముద్దాయిని చూసి జాలిపడ్డారు.

"నీకు లాయర్ కావాలంటే చెప్పు ఏర్పాటు చేస్తాను.." అన్నాడు జాలిగా.

"అబ్బే..అవసరం లేదండీ.." తలూపుతూ అన్నాడు ముద్దాయి.

"లాయర్నిస్తే ఫీజు ఇవ్వాలనుకుంటున్నావేమో! అదేం లేదు..ఫ్రీ" వివరించారు జడ్జీగారు.

ముద్దాయి ఓ క్షణం ఆలోచించాడు.

"సరే మీకంతగా సహాయం చేయాలనుంటే నాకో మంచి సాక్షిని ఏర్పాటు చెయ్యండి. లాయర్ మాత్రం అవసరం లేదు.." నెమ్మదిగా అడిగాడతను.

***

ఓ అమాయకరావ్ కొత్తగా క్లబ్ లో చేరాడు. మొదటిరోజు లాన్స్‌లో కూర్చుని తనపక్కనే ఉన్న లాయర్ తో పరిచయం చేసుకున్నాడు.

"మబ్బులు మూసుకొస్తున్నాయ్. ఇంకాస్సేపట్లో వర్షం కురుస్తుందంటారా?" అనడిగాడు లాయర్ని.

"కురుస్తుందని నేననను" అన్నాడు లాయర్. ఆ మర్నాడు అమాయకరావ్‌కి లాయర్ నుంచి సలహా ఇచ్చినందుకు గాను బిల్ వచ్చింది,

మరో పదిరోజుల తర్వాత మళ్ళీ లాయర్ పక్కనే కూర్చోవటం తటస్థించింది.

"మనకీ పాకిస్థాన్ కీ యుద్ధం వస్తుందంటారా?" అడిగాడు అమాయకరావ్.

"సందేహాస్పదమే!" అన్నాడు లాయర్. రెండోరోజు దానిక్కూడా బిల్ పంపించాడతను.

ఆ బిల్ పట్టుకుని కోపంగా లాయర్ దగ్గరకెళ్ళాడతను.

"ఏయ్..శుంఠా! నువ్వు పరమ వెధవ్వి..దొంగ రాస్కెల్ వి.." అని అరిచి వెనక్కు వెళ్ళబోతూ మళ్ళీ ఆగి "ఇదుగో! ఇప్పుడు ఇదంతా నేను చెపుతున్నాను. నిన్నేమీ అడగటం లేదు..గుర్తుంచుకో.." అనేసి వెళ్ళిపోయాడతను.

***

# చౌచౌ

"అవునూ బాబాయ్ గార్ని మెంటల్ సుపత్రిలో చేర్పించారట గదా! ఇప్పుడు ఎలా ఉంది పిన్ని గారూ?" అని అడిగింది పక్కింటి సుశీల.

"కాస్త నయం తల్లీ! మొదట్లో ప్రధాన మంత్రిని అనేవారు, ఇప్పుడు ముఖ్యమంత్రిని అంటున్నారు.." అన్నారు పిన్ని గారు.

***

పిసినారి సింగినాధం తన భార్యతో బస్టాండుకు వెళుతున్నాడు. దారిలో ఒక మిఠాయి షాపు ముందు ఆగి "ఏమోయ్..కాంతం ఇంకో మైసూర్ పాక్ తింటావా?" అన్నాడు భార్యతో.

అప్పుడామె ఆశ్చర్యంగా "ఇంకోటి తినడమేంటండీ..మనం అసలు ఆ షాపులోకి వెళ్ళందే" అంది.

"మరీ అంత మతి మరుపు అయితే ఎలా..మనకు పెళ్ళైన కొత్తలో వచ్చి ఇదే షాపులో ఒక మైసూర్ పాక్ తినలేదూ..గుర్తు తెచ్చుకో.." అన్నాడు రంగారావు.

***

"ఏమయ్యా డాక్టరూ.. నాకివ్వాల్సిన బాకీ సంగతి ఏం చేశావు? మర్యాదగా ఇప్పుడిస్తావా లేదా?"

" అలాగే..కాస్సేపు కూర్చో..నిన్ననే ఒకతను కాలినొప్పి అని వస్తే గుండె నొప్పి వచ్చే మాత్ర ఒకటి ఇచ్చా. అతను రాగానే స్కానింగ్ తీసేసి నీ బాకీ తీర్చేస్తా.." చెప్పాడా డాక్టర్.

***

శంకరప్ప: అదేంట్రా..మొన్న ఆ పక్క వీధిలో ఆయన అంత్యక్రియలకు రాలేదెందుకు? బాగా తెలిసిన వాడేగా!?

వెంగళప్ప: వచ్చి ఏంలాభం రా..రేపు నా అంత్యక్రియలకు ఆయనొస్తాడా ఏంటి? అందుకే నేనూ రాలే.

***

ఓ ఇంటర్వ్యూలో "మూడు యాపిల్ పండ్లను ఓ ఐదుగురికి  ఎలా సమానంగా పంచగలరు?"

"జ్యూస్ చేసి.."

"మనదేశంలో పెట్రోల్ ఎక్కడెక్కడ దొరుకుతుంది?"

"ఇదేం ప్రశ్నండీ.. అన్ని పెట్రోల్ బంకుల్లోనూ దొరుకుతుంది.."

"భయంకరమైన అడవి మృగాలు ఒక 10 చెప్పండి.."

"ఐదు సింహాలు..ఐదు పులులు.."



***

మిలటరీలో కొత్తగా చేరిన సైనికులకు శిక్షణ ఇస్తున్నారు.

ఇంతలో ఒక యువకుడు "సార్..విమానం లోంచో హెలికాప్టర్ లోంచో దూకేసిన తరువాత నా పారాచూట్ ఓపెన్ కాకపోతే ఏం చెయ్యమంటారు?" అన్ అడిగాడు.

"నా దగ్గరకు తెచ్చెయ్యమ్మా..ఇంకోటిస్తా" అన్నాడు పై అధికారి కోపంగా.

***